# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745



సంపుటి : 01 | సంచిక : 260 | వరంగల్ | బుధవారం, 15 జులై 2026 | పేజీలు : 02




# దినచర్యలో విద్య, క్రీడలు రెండూ ఉండాలి

## విద్యాలయాలు పాఠశాలల కలెక్టర్ సందర్శన

**జనగామ, పాలకుర్తి వాణి:** ప్రతి కేజీబీవీలో డైనింగ్ టేబుల్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను అదేశించారు. మంగళవారం జఫర్‌గఢ్ మండల పరిధిలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని జిల్లా కలెక్టర్ సందర్శించి, పాఠశాల లోని వివిధ విభాగాలను పరిశీలించారు. వంట గదిని తనిఖీ చేసి, విద్యార్థినులకు అందిస్తున్న ఆహార నాణ్యత, డైట్ చార్జీల అమలు, ప్రతిరోజు వండుతున్న భోజన పదార్థాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.



**ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి**

ఓటరు జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను జిల్లాలో వేగవంతం చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేందుకు సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. జఫర్గడలో బిఎల్వోలు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బూత్ స్థాయిలో ఫారాల పంపిణీ, స్వీకరణ, డేటా ఎంట్రీ పురోగతిపై ఆరా తీశారు. ఫారాలు పంపిణీ చేయడం మాత్రమే కాకుండా, పూర్తిగా పూరించిన దరఖాస్తులను తిరిగి సేకరించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.

**విద్యార్థుల కష్టపడి చదవాలి**

విద్యార్థులు తల్లిదండ్రుల కలలను సాకారం చేసేలా కష్టపడి చదవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కొడకండ్ల మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించారు.







# సరికొత్త ఆలోచనతో ఉపాధికి శాశ్వత ఉపాయం

## బైకునే పానీపూరి బండిగా మార్చిన యువకుడు

**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి:** జనగామ జిల్లా పాలకుర్తి మండలం మండలంలోని టీఎస్ కే తండాకు చెందిన సంగీత రమేష్ దంపతులు ఓ సరికొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టారు. తమ ద్విచక్ర వాహనాన్ని పానీ పూరి బండిగా మార్చుకుని వ్యాపారం మొదలు పెట్టారు. ఎంతో సౌకర్యవంతంగా ఉందని, ఎక్కడికైనా సులువుగా బండిని తీసుకెళ్తున్నానని రమేష్ తెలిపారు. విజయవాడలో తన బండిని ఇలా పానీపూరి బండిగా మార్చుకున్నారన్నారు. ఏడాదిన్నర క్రితం ఈ కార్యక్రమానికి ఇంత ఆలోచనతో వ్యాపారానికి శ్రీకారం చుట్టానన్నాను. నిత్యం ఉపాధి పొందుతున్నానని, అన్ని ఖర్చులు పోను ప్రతిరోజు సుమారు రూ.2000 వరకు ఆదాయం వస్తుందన్నారు. భార్య భర్తలు ఇద్దరం కష్టపడుతున్నామని తెలిపారు. నేటి యువకులు సరికొత్త ఆలోచనలతో ఉపాధిని సృష్టించుకోవాలని సంగీత కోరారు.

# ప్రమాదకరంగా లో లెవెల్ కల్వర్టు



**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** మండలంలోని బమ్మెర దుబ్బ తండా(బి) శివారులో ఓ లో లెవెల్ కల్వర్టు ప్రమాదకరంగా మారింది. కల్వర్టుకు అటు ఇటు ఎలాంటి ప్రమాద నివారణ చర్యలు చేపట్టలేదు. దీంతో వాహనదారులు రాకపోకల సమయంలో ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా లో లెవెల్ కల్వర్టును రాత్రి సమయంలో అంచనా వేయలేక పోతున్నామని డ్రైవర్లు వాపోతున్నారు.

# దుబ్బతండాలో ప్రత్యేక పూజలో గిరిజనులు



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం బొమ్మెర దుబ్బ తండలో గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా దాటుడు పండుగను గిరిజన ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి బాదాత్ మాణిక్యరావు గ్రామపార్టీ అధ్యక్షుడు లకావత్ రవికుమార్, అనిల్ కుమార్ వార్డు సభ్యులు దారావత్ తిరుపతి, లకావత్ యాకోబు, సీనియర్ నాయకులు బానోతు శ్రీనివాస్, బాదాత రవి, లకావత్ వెంకన్న, లకావత్ శ్రీను, లకావత్ మహేష్, లకావత్ హతిరం తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341